# జీవించు ప్రాణి

## (A living Being)

## ఉపోద్ఘాతం

కొరింథీ సంఘంలో నున్న ప్రతి సభ్యుడు తన 'ఆత్మ''ను గూర్చి జాగ్రత్తగా ఉండాలని అపొస్తలుడైన పౌలు కోరిన దాని విషయమై మనం కూడా జాగ్రత్త కలిగి యుండునట్లు సహాయం చేయడమే ఈ పాఠం యొక్క ఉద్దేశం. "మీలో కక్షలు (divisions) లేక, యేక మనస్సుతోను ఏక తాత్పర్యముతోను, మీరు సన్నద్ధులై యుండవలెనని" అతడు వ్రాసాడు (1 కొరింథీ. 1:10). జీవించు మానవుని యొక్క నాలుగు సామర్థ్యాలను వారికి జ్ఞాపకం చేయడమనేది వారిని సరియైన త్రోవలో ఉంచుతుందని అతడు భావించాడని విశదమవుతుంది. ఈ జాగ్రత్త, వారి నిత్యత్వం గల ఆత్మజీవితం (soul life) యొక్క భాగంతో వారు ఏకీభవించునట్లు సహాయం చేయ గలిగింది. అదే సమయంలోతాత్కాలికమైనదేదో శాశ్వతమైనదేదో వారు అర్థం చేసు కునేటట్లు సహాయం చేయగలిగింది (2 కొరింథీ. 4:16-18; యోహాను 10:10, 11). పౌలు పత్రికలలోని "ఆలోచనా సరళి''ని వెంబడించు నిమిత్తం మనం మన స్వంత మానవత్వ గ్రహింపును కలిగియుండటమనేది చాలా ప్రాముఖ్యమైనది. మానవుని మనస్సు, హృదయం, మనస్సాక్షి మరియు శరీరము అనే సందర్భంలో కొరింథీ పత్రికలలోని సారాంశం అర్థం చేసుకొనబడుతుంది. ఈ పాఠంలో ఉన్న చార్ట్ మనలో ప్రతి ఒక్కరూ కలిగిన నాలుగు సామర్థ్యాలను చిత్రిస్తుంది. ఈ రీతిగా దేవుడు మనుష్యులందరినీ సృజించాడు.

ఈ సమాచారం మన అభ్యాసానికి ఉపయోగకరంగా ఉంటుంది; అయిననూ, రెండు ప్రత్యేక భాగాలుగా మనమెలా చేయబడ్డామో జ్ఞాపకం చేసుకోవడమనేది మన అనుదిన భక్తికి మరియు అనుదిన ధ్యానమునకు తగియున్నది. మన "ఆత్మ" (self) మన భౌతిక శరీరము నుండి తొలగి మన పరలోక శరీరంలోకి రూపాంతరం చెందుతుందనే నమ్మకంలో మన వ్యక్తిగత విశ్వాసం ఎదుగుచున్న కొలది; ఇది బ్రతకడాన్ని గూర్చిన అనేక భయాలకు ఉపశమనం (allay) కలిగిస్తుంది (2 కొరింథీ. 5:1). ఇంతకు ముందు మనం కలిగిన అదే విధమైన మన "ఆత్మ" మన పరలోక శరీరంలో ఉండి మన అంతరంగ పురుషుని స్థితికి మరింత ప్రాముఖ్యత నిచ్చునట్లు తప్పకుండా కారణమవుతుందనే వాస్తవంలో మన విశ్వాసం ఉంది.

"హృదయమునందు అతిశయపడక పై రూపమునందే అతిశయపడువారి" (2 కొరింథీ. 5:12) అతిశయాన్ని ఆపడానికి పౌలు ఈ సత్యాలను పరిచయం చేసియుండవచ్చును. మన మనస్సులు మరియు హృదయాలు "మహిమనుండి అధిక మహిమను పొందుచు, ప్రభువగు ఆత్మచేత ఆ పోలికగానే మార్చబడుచున్నాయి" (2 కొరింథీ. 3:18). మానవుడు రెండు ప్రత్యేక భాగాలుగా సృజించబడ్డాడనే గ్రహింపు మానవ శరీరాన్ని గూర్చిన లోక అతిశయమును మార్చివేస్తుంది. ఇది అనైతిక ప్రవర్తనను పురిగొల్పే అనేక న్యూనతా భావాలను తొలగిస్తుంది. "ప్రకృతి సంబంధులైన మనుష్యుల''వలె ప్రవర్తిస్తున్న సంఘసభ్యులపై ఇది అదే విధమైన ప్రభావాన్ని చూపాలని పౌలు ప్రార్థించాడు (1 కొరింథీ. 1:4-6; 3:1-4; 14:20).

## పాఠం

మనమెలా సృజించబడ్డాం అనే దానిని గూర్చి మనం పూర్తిగా వివేచించునట్లు- మానవుని నాలుగు సామర్థ్యాలను గూర్చి పరిశుద్ధాత్మ పౌలుకు అందించిన సమాచారం సరిపోతుంది, అయినా సరే పరిపక్వతగల ప్రజలు తప్పక గుర్తించాల్సిన మరొక కారకము ఉంది. ఇదే "ఆదామునందు" మరియు "క్రీస్తునందు" అనే ఉద్దేశం. పౌలు ఈ సిద్ధాంతాన్ని సంఘానికి బోధించాడు; అయిననూ, అతడు దీనిని 1 కొరింథీ.15:12-57లో వివరంగా వారికి స్పష్టం చేసాడు. కొంత మంది మృతుల పునరుత్థానాన్ని ఒప్పుకోకుండా ఉన్న సందర్భంలో అతడు దీనిని ప్రస్తావించాడు. మనం ఈ అభ్యాసాన్ని తర్వాత చూద్దాం. కాని మనం ఈ పత్రికలను చదువుచుండగా "ఆదామునందు/ క్రీస్తునందు" అనే ఉద్దేశాన్ని మన మనస్సులో స్పష్టంగా కలిగియుండాలి. ఈ ఉద్దేశం మరియు "దేవుని రాజ్యం," "దేవుడు మనల్ని ఎలా, ఎందుకు సృజించాడు" మరియు "దేవుని క్రొత్త నిబంధన" అనే ఇతర వేదాంతములు మన అధ్యయనాలన్నిటికి ఒక నేపథ్యంగా అర్థం చేసుకోబడాలి.

ఆత్మీయ వాస్తవం ఏమిటంటే; "ఆదామునందు అందరు ఏలాగు మృతిపొందు చున్నారో, అలాగుననే క్రీస్తునందు అందరు బ్రదికింపబడుదురు" (1 కొరింథీ. 15:22). ఈ సందర్భంలో పౌలు భౌతిక మరణాన్ని గూర్చి మాట్లాడుచున్నాడు; అయిననూ, మన ఆత్మలను గూర్చిన సత్యం కూడా ఆ విధంగానే ఉంటుంది. అతడు దీనిని రోమా 5:12-21లో పూర్తిగా వివరించాడు. నేను వ్రాసిన "రోమా పత్రిక" అను పుస్తకంలో 1వ భాగంలోని రెండు మరియు మూడు పాఠాలను చూడండి.

లోకంలో "ఆదామునందు" మరియు "క్రీస్తులో" ఆదామునందు ఉండటమంటే ఏంటో ఈ పాఠంలో మనం అర్థం చేసుకోవాల్సిన కారణం ఏమిటంటే మనకు మంచి చెడుల తెలివి ఉన్నది. ఈ తెలివి మన జ్ఞాపకశక్తిలో నిల్వ చేయబడుతుంది. మరియు ఇది మన మనస్సాక్షి పనిచేయునట్లు చేస్తుంది. మన మనసాక్షి, ప్రజలందరూ కలిగిన నాలుగు సామర్థ్యాలలో ఒక సామర్థ్యమైయున్నది (1 కొరింథీ. 8:10; 10:25). మనం పరిపక్వత చెందుచున్నకొలది, మనల్ని మనం పరీక్షించుకొనుటకు సామర్థ్యాన్ని కలిగి యుంటాము (2 కొరింథీ. 13:5). దేవుడు ఆదాము హవ్వలను మంచి చెడుల తెలివితో సృష్టించలేదు. అలా మానవులమైన మనం ఆదాముతో మనకున్న సంబంధం ద్వారా దానిని పొందినప్పుడు, మనం కూడా ఈ విషయంలో దైవత్వంలో

ఒకరివలె మారియున్నాం -అంటే దేవుడు అన్నట్లుగా "మనలో ఒకనివంటి" వారిగా మారియున్నాం (ఆది. 3:22). పరిపక్వతగల ప్రజలు మనస్సాక్షి సమస్యను కలిగియుంటారు, ఎందుకంటే మనం చేయాలని కోరుకున్న మంచిని మనం చేయలేము (రోమా 7:15).

> *ప్రియులారా, మనకు ఈ వాగ్దానములు ఉన్నవి గనుక దేవుని భయముతో పరిశుద్ధతను సంపూర్తి చేసికొనుచు, **శరీరమునకును ఆత్మకును** కలిగిన సమస్త కల్మషము నుండి మనలను పవిత్రులనుగా చేసికొందము.* *2 కొరింథీ. 7:1.*

> *ఒక మనుష్యుని సంగతులు అతనిలో నున్న **మనుష్యాత్మకే** గాని మనుష్యులలో మరి ఎవనికి తెలియును?* *1 కొరింథీ. 2:11.*

| మనస్సు | హృదయం | మనస్సాక్షి |
| --- | --- | --- |
| "**యేక మనస్సుతోను** ఏక **తాత్పర్యముతోను**, మీరు సన్నద్ధులై యుండ వలెనని యు." 1 కొరింథీ. 1:10 ఇది పౌలు పత్రికల గురియై యుండెను.<br>క్రీస్తు మనస్సును కలిగియుండటమే క్రైస్తవుల లక్ష్యమైయున్నది. 1 కొరింథీ. 2:16.<br>మన మనస్సులను మరియు మనం అక్కడ నిల్వచేసు కున్న తెలివిని తప్పుగా వాడటాన్ని పౌలు ప్రత్యేకంగా చూపిస్తున్నాడు: "సహోదరులారా, మీరు బుద్ధి విషయమై పసిపిల్లలు కాక దుష్టత్వము విషయమై శిశువులుగా ఉండుడి; **బుద్ధి విషయమై** పెద్దవారలై యుండుడి." 1 కొరింథీ. 14:20.<br>"**జ్ఞానము** ఉప్పొంగజేయును గాని ప్రేమ క్షేమాభివృద్ధి కలుగ జేయును."<br>1 కొరింథీ. 8:1. | ఒక మానవుని హృదయం అనేది విచారం, ఆనందం ఉండే చోటు. అయితే వీటిల్లో ఏది అధిగమిస్తుంది? అది మనం కోరు కునే దాన్ని బట్టి ఉంటుంది.<br>మానవాళితో దేవునికున్న సంబంధాన్ని గూర్చిన వృత్తాంతం మనం పాత నిబంధనలో కలిగియున్నాం; "మనము చెడ్డ వాటిని **ఆశించకుండునట్లు.**" 1 కొరింథీ. 10:6. ప్రజలు చెడును కోరుకున్నప్పుడు వారు సంతోషాన్ని ఎలా పోగొట్టుకున్నారో వృత్తాంతం బయల్పరుస్తుంది.<br>హృదయము ఆనందంగా ఉండాలని పరితపించ గలదు.<br>"మీకు దుఃఖము కలుగ వలెనని కాదు గాని, మీ యెడల నాకు కలిగియున్న అత్యధికమైన ప్రేమను మీరు తెలిసికొనవలెనని, నిండు శ్రమతోను, **మనోవేదనతోను** ఎంతో కన్నీరు విడుచుచు మీకు | "అయితే మనలను మనమే విమర్శించుకొనిన యెడల తీర్పు పొందక పోదుము." 1 కొరింథీ. 11:31.<br>మనం పసిపిల్లలమై యున్నప్పుడు పసిపిల్లల ముగా ఆలోచించడానికి అనుమతించబడ్డాము. 1 కొరింథీ. 14:20. మన ఆత్మ యొక్క మూడు సామర్థ్యాల లోను మనం పరిపక్వత చెందిన తర్వాత, మన నిర్ణయాల నిమిత్తం స్పందనల నిమిత్తం మనం తప్పక బాధ్యత తీసుకోవాలి. ఇది ఆదామునందు మన సందిగ్ధ స్థితి.<br>"ఒక మనుష్యుని సంగతులు అతినిలో నున్న మనుష్యాత్మకే గాని మనుష్యులలో మరి ఎవనికి తెలియును?" 1 కొరింథీ. 2:11.<br>మనల్ని మనం తెలుసు కోగలిగిన సామర్థ్యం మనం కలిగియున్నాము; కాబట్టి, మనల్ని మనం పరీక్షించు కోగలము. "మీరు విశ్వా |

| | | |
| --- | --- | --- |
| "ఒకడు తనకేమైనను తెలియునను కొనియుంటే, తాను **తెలిసికొన వలసినట్టు** ఇంకను ఏమియు తెలిసి కొనినవాడు కాడు."<br>1 కొరింథీ. 8:2.<br>దైవజ్ఞాన అన్వయింపు లేని తెలివి అంటే మనం ఇంకా జీవితాన్ని గూర్చి నేర్చుకోలేదని అర్థం.<br>మనస్సులో నిశ్చయించుకొన్న విషయం మన **ఇష్టాన్ని** నియంత్రించ డానికి మొదటి మెట్టు.<br>1 కొరింథీ. 7:37. "ఇష్టాన్ని జయించే మనస్సు" అనేది మన "ఆశానిగ్రహం" లో ఉండాలనుకునే చోటై యున్నది.<br>"సర్పము తన కుయుక్తి చేత హవ్వను మోసపరచినట్లు మీ **మనస్సులును** చెరుప బడి, క్రీస్తు ఎడలనున్న సరళతనుండియు పవిత్రత నుండియు ఎట్లయినను తొలగిపోవునేమో అని భయపడుచున్నాను."<br>2 కొరింథీ. 11:3.<br>"ఏక మనస్సుగలవారై యుండుడి." 2 కొరింథీ. 13:11. గమనించండి, ఈ విధంగా పౌలు 1వ కొరింథీ పత్రికను ప్రారంభించాడు.<br>**శరీరం సామాన్యజీవితంనకు సంబంధించి:**<br>"అయితే **దేవుడు** | వ్రాసితిని." 2 కొరింథీ. 2:4. ప్రేమ అంటే ప్రేమగా చేయునదే.<br>**క్రొత్త నిబంధన.** హెబ్రీ. 8:10. చూడండి.<br>"రాతిపలక మీద గాని సిరాతో గాని వ్రాయబడక, మెత్తని **హృదయములు అను పలకల మీద.**" 2 కొరింథీ. 3:3.<br>"నేటి వరకును మోషే గ్రంథము వారు చదువు నప్పుడెల్ల ముసుకు వారి **హృదయముల** మీదనున్నది."<br>2 కొరింథీ. 3:15.<br>విశ్వాసము మారుమనస్సును కలుగ జేస్తుంది.<br>"అందరి బోధ వలన తాను పాపినని గ్రహించి, అందరి వలన విమర్శింపబడును._అప్పుడతని **హృదయ రహస్యములు** బయలు పడును." 1 కొరింథీ. 14:24, 25.<br>మనం గనుక పాపం విషయంలో పశ్చాత్తాపం నొందక ఒప్పుకొనకపోతే పాపం వెనుక ఉన్న కారణాన్ని జయించలేము.<br>మన హృదయంలో స్వేచ్ఛగా నిశ్చయించు కొన్న కానుకలు దేవుని కోసం.<br>2 కొరింథీ.9:7.<br>మిగిలినవి మన కోసమే (మత్తయి 6:2).<br>కొరింథీయుల సమస్య హృదయ సంబంధ సమస్య | సముగలవారై యున్నారో లేదో మిమ్మును మీరే శోధించుకొని చూచు కొనుడి." 2 కొరింథీ. 13:5.<br>మనస్సాక్షిని విచారించుట.<br>1 కొరింథీ. 10:25-30. ఏది మంచిది మరియు ఏది చెడ్డది అనే మన నమ్మకం ప్రకారం మనం పరిస్థితులను చూసి ప్రతిస్పందిస్తాం. ఆదాము ఈ తెలివిని పొంది యున్నాడు గనుక మనం మన జాబితాను చిన్న నాటి నుండే వృద్ధిపరచుకున్నాం (అపొ. కార్య. 17:26).<br>ఒకవేళ మన జాబితా గనుక దేవుని జాబితాతో సరిపోక పోతే, మనం బలహీన మనస్సాక్షిని కలిగియుంటాం. 1 కొరింథీ. 8:4-7. దీని అర్థమేమిటంటే మనం సరైన సంకేతాలను పొందలేదు.<br>"మా అతిశయ మేదనగా, లౌకిక జ్ఞానమునను సరిం పక, దేవుడను గ్రహించు పరిశుద్ధతతోను నిష్కాపట్య ముతోను దేవుని కృపనే అనుసరించి లోకములో నడుచుకొంటిమనియు, విశేషముగా మీ యెడలను నడుచు కొంటిమనియు, మా మనస్సాక్షి సాక్ష్యమిచ్చు టయే." 2 కొరింథీ. 1:12 అని పౌలు అన్నాడు.<br>అతడు ఇలా కూడాఅన్నాడు, "నాయందు నాకు ఏ దోషమును కానరాదు; అయినను ఇందువలన |

| | | |
|---|---|---|
| అవయవములలో ప్రతి దానిని తన చిత్తప్రకారము **శరీరములో నుంచెను.**" ....“సుందరములు కాని మన అవయవములకు ఎక్కువ సౌందర్యం కలుగును సుందరములైన మన అవయవములకు ఎక్కువ సౌందర్య మక్కరలేదు. 1 కొరింథీ. 12:18-24.<br><br>విభజన యొక్క తీవ్రతను సంఘము గుర్తించునట్లు సహాయం చేయడానికి పౌలు భౌతిక శరీర వాస్తవికతను ఉపయోగించాడు.<br><br>భూమి మీదనున్న జీవిత వాస్తవికత: “భోజన పదార్థములు కడుపునకును కడుపు భోజన పదార్థములకును నియమింపడియున్నవి; దేవుడు దానిని వాటిని నాశనము చేయును. **దేహము జారత్వము నిమిత్తము కాదు** గాని, ప్రభువు నిమిత్తమే;”<br>1 కొరింథీ. 6:13.<br><br>“ఒకవేళ ఇతరులకు ప్రకటించిన తరువాత నేను భ్రష్టుడనై పోదునేమో అని నా శరీరమును నలగగొట్టి, దానిని లోపరచుకొను చున్నాను.” 1 కొరింథీ. 9:27 అని పౌలు అన్నాడు. | (2 కొరింథీ. 6: 11-13).<br><br>**శరీరం వివాహానికి సంబంధించి: ఇప్పుడు స్వాభావిక లైంగిక కోరికను గూర్చి!**<br>వివాహము చేసుకొనుట మరియు వివాహములో నిలిచియుండుట లేదా ఆ అవసరతను మళ్లించి ఆ శక్తిని దేవుని కొరకైన ప్రత్యేక సేవల కోసం వాడాలనేది<br>1 కొరింథీ పత్రిక ఏడవ అధ్యాయంలో పౌలు సూచనయై యుండెను.<br><br>“భర్తకే గాని భార్యకు తన **దేహము** పైని అధికారము లేదు; అలాగున భార్యకే గాని భర్తకు తన **దేహము** పైని అధికారము లేదు. ప్రార్థన చేయుటకు మీకు సావకాశము కలుగునట్లు కొంత కాలము వరకు ఉభయుల సమ్మతి చొప్పుననే తప్ప, ఒకరినొకరు ఎడబాయకుడి; మీరు మనస్సు నిలుపలేకపోయిన ప్పుడు సాతాను మిమ్మును శోధింపకుండునట్లు తిరిగి కలిసికొనుడి.” 1 కొరింథీ. 7:4,5.<br><br>“జారత్వమునకు దూరముగా పారిపోవుడి. మనుష్యుడు చేయు ప్రతి పాపమును దేహమునకు వెలుపల ఉన్నది గాని జారత్వము చేయువాడు తన సొంత శరీరమునకు హానికరముగా పాపము చేయుచున్నాడు. మీ దేహము దేవుని వలన మీకు | నీతిమంతుడనుగా ఎంచ బడను, నన్ను విమర్శించు వాడు ప్రభువే.”<br>1 కొరింథీ. 4:4<br><br>**శరీరం నిత్యత్వానికి సంబంధించి:**<br>“కావున మేము అధైర్య పడము; మా **బాహ్యపురు షుడు కృశించుచున్నను,** ఆంతర్య పురుషుడు దినదినము నూతనపరచ బడుచున్నాడు.” 2 కొరింథీ. 4:16.<br><br>ఆదాము హవ్వలు నిబంధనను అతిక్రమించి నప్పుడు దేవుడు ప్రారంభించిన; ఈ “కృశించుచున్న” గడియారాన్ని ఆపివేయు టకు లోకం ప్రయత్నిస్తుంది. కాబట్టి, **భద్రత కొరకైన** మన **స్వాభావిక అవసరత** కోసం మనం మృతుల పునరు త్థానము వైపు చూడాలి.<br><br>**“ప్రకృతి సంబంధమైన శరీరమున్నది** గనుక ఆత్మ సంబంధమైన శరీరము కూడ ఉన్నది. ఇందు విషయమై -ఆదాము మొదటి మనుష్యుడు జీవించు ప్రాణి ఆయెనని వ్రాయబడి యున్నది. కడపటి ఆదాము జీవింపచేయు ఆత్మ ఆయెను.” 1 కొరింథీ. 15:44, 45.<br>**“సహోదరులారా, నేను చెప్పునది ఏమనగా రక్తమాంస ములు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొన నేరవు;”** 1 కొరింథీ 15:50. |

| | | |
|---|---|---|
| | అనుగ్రహింపబడి, మీలో నున్న పరిశుద్ధాత్మకు ఆలయమైయున్నదని మీరెరుగరా? మీరు మీ సొత్తు కారు, విలువపెట్టి కొనబడిన వారు గనుక మీ **దేహముతో** దేవుని మహిమ పరచుడి.”<br>1 కొరింథీ. 6:18-20. | “క్షయమైన యీ శరీరము అక్షయతను ధరించుకొన వలసియున్నది; మర్త్యమైన యీ శరీరము అమర్త్యతను ధరించుకొన వలసియున్నది. ఈ క్షయమైనది అక్షయతను ధరించుకొనప్పుడు, ఈ **మర్త్యమైనది** అమర్త్యతను ధరించుకొని నప్పుడు, -విజయమందు మరణము మ్రింగి వేయబడెను అని వ్రాయబడిన వాక్యము నెరవేరును.” 1 కొరింథీ. 15:53-54. |

మానవునిలో గల అవయవములను గూర్చిన ఈ సిద్ధాంతములన్నియు కొరింథీయులకు పౌలు చేత ప్రారంభంలోనే బోధించబడ్డాయి. మనం గనుక వాటిని అర్థం చేసుకోకపోతే లేఖనాలు మన “ఆత్మకు” ఎలా అన్వయించబడతాయో మనం అర్థం చేసుకోలేము. మన మనస్సాక్షి ఎలా పనిచేస్తుందో మనం అర్థం చేసుకోలేము. యేసు మనకోసం సిలువపై మరణించాడు ఎందుకంటే గొర్రెల యొక్క రక్తము మరియు మేకల యొక్క రక్తము మన “ఆదామునందు” అనే మనస్సాక్షి సమస్యను సరిచేయ లేకపోయెను (హెబ్రీ. 9:14; 10:1-4).

మన నాలుగు సామర్థ్యాలు ఎలా మనల్ని సంపూర్ణమైన వ్యక్తిగా చేస్తాయో క్రైస్తవులమైన మనం అర్థం చేసుకుంటాము, కాని మనం ఇంకా ఆదామునందే ఉన్నామను సంగతిని మనం తప్పక మనస్సులో ఉంచుకోవాలి. ఇందువలననే పౌలు కొరింథీ సంఘానికి ఇలా చెప్పాడు, “‘ఏమనగా, ప్రభువైన యేసు దినమందు వాని ఆత్మ రక్షింపబడునట్లు **శరీరేచ్ఛలు** నశించుటకై మన ప్రభువైన యేసుక్రీస్తు నామమున మీరును, నా ఆత్మయు మన ప్రభువైన యేసుక్రీస్తు బలముతో కూడి వచ్చినప్పుడు, అట్టి వానిని సాతానునకు అప్పగింపవలెను” (1 కొరింథీ. 5:5). క్రైస్తవులు పాపపు స్వభావాన్ని కలిగియున్నారు ఎందుకంటే మనం “క్రీస్తునందు” క్రొత్తగా జన్మించి నప్పటికినీ మనం ఇంకా “ఆదామునందు” ఉన్నాము. మన పాపపు స్వభావానికి మనం ఏ మాత్రం ఏర్పాట్లు చేసుకోకూడదు (రోమా 13:14; యాకోబు 1:13-15).

సంఘ విభజనకు ప్రాథమిక కారణం వ్యక్తిగత సమస్యేనని పౌలుకు తెలుసు. **క్షయమగు శరీరంలో అక్షయమగు ఆత్మతో** భూమి మీద జీవించే తమ **తక్కువైన ఊహ** (inadequate) లో వారి వ్యక్తిగత సమస్య ఆధారాన్ని కలిగియుండెను. ఇలాంటి ద్వంద్వ స్వభావంతో ఉన్న జీవితం

తనకెలా ఉండెనో చాలా పెద్ద సంభాషణలను పౌలు వ్రాసాడు (1 కొరింథీ. 4:8-13; 1 కొరింథీ. 9:19-27; 2 కొరింథీ. 4:7-18; 6:3-10; 11:23-29 చూడండి). మనం వీటిని కనికరం కొరకు పౌలు విన్నపంవలె చూడగలము; అయిననూ, సంఘ కనికరాన్ని పొందడమనేది వారి సమస్యను పరిష్కరించదు. మన శరీరం మనకు తాత్కాలికమైన గుడారమే అని మనం కూడా వారివలెనె అర్థం చేసుకొనవలసియున్నది. ఈ జీవితం కొరకు ఇది (మన శరీరం) మన **సాధనం** (tool) (2 కొరింథీ. 5:1-10; రోమా 6:13). దేవుని నిమిత్తం మనం ఇతర ప్రజలకు సేవ చేస్తుండగా మన శరీరాలలో మనం పడుతున్న శ్రమ వలన క్రీస్తు నుండి మన ఆదరణ వారి మీదకు పొర్లి పారుతుంది (2 కొరింథీ. 1:3-11). పౌలు ఇలా అన్నాడు, "అటువలెనే పెండ్లికాని స్త్రీయు కన్యకయు తాము **శరీరమందును ఆత్మయందును** పవిత్రురాండ్రయి యుండుటకు ప్రభువు విషయమైన కార్యములను గూర్చి చింతించుచుందురు గాని పెండ్లియైనది భర్తను ఏలాగు సంతోషపెట్టగలనని లోక విషయమైనవాటిని గూర్చి చింతించుచున్నది" (1 కొరింథీ. 7:34). అతని అభిప్రాయమేమిటంటే, అతడు గాని ఆమె గాని వివాహం చేసుకుంటే వారు ప్రభువు పట్ల కలిగిన భక్తిని సరియైన స్థాయిలో నిర్వర్తించరు.

## చర్చ కోసం ప్రశ్నలు

1. దేవుడు వారినెలా సృజించాడు అనే దానిని గూర్చి సంఘము జాగ్రత్తగా నుండునట్లు పౌలు కోరింది ఏమిటి?
2. కొరింథీ పత్రికల విద్యార్థులముగా మన నాలుగు సామర్థ్యాల యొక్క స్పష్టమైన అవగాహనను మనం ఎందుకు కలిగియుండాలి?
3. ఒక మానవునిలోగల నాలుగు సామర్థ్యాలను పేర్కొనండి.
4. మనం "ఆదాము నందు" ఉండుట అనే అవగాహన ఈ నాల్గింటిలో దేనికి అవసరం?
5. దేవుడు మనల్ని ఎలా సృష్టించాడనే దానిని గూర్చి చాలా ఎక్కువ సారాంశాన్ని చేర్చడం ద్వారా పౌలు ఏమి సాధించాలని నిరీక్షించియుంటాడు?
6. ఆదాము, హవ్వలు తమ కొరకైన దేవుని నిబంధనను అతిక్రమించినప్పుడు మిగిలిన మానవులంతా ఏ భావంలో దైవత్వం వలె మారిరి?
7. మనం చనిపోవునప్పుడు మన నాలుగు సామర్థ్యాలలో స్వభావమునందు మారని సామర్థ్యము ఏది?
8. "మనస్సు" అనే శీర్షిక క్రింద పేర్కొనబడిన లేఖనాల నుండి క్లుప్తంగా కొన్ని మాటలను వ్రాయండి.
9. పౌలు తన కొరింథీ పత్రికలో ఇశ్రాయేలుతో దేవునికున్న సంబంధాన్ని తెలిపే వృత్తాంతాన్ని గూర్చిన కొంత సమాచారాన్ని ఎందుకు చేర్చాడు?
10. దేవుని క్రొత్త నిబంధన 2 కొరింథీ. 3:3కి ఎలా సంబంధించినదై యుంటుంది?
11. ఒక వ్యక్తి తన మనస్సాక్షి పరిపక్వత చెంది పనిచేసే దాన్ని గూర్చి బహు జాగ్రత్త కలిగినవాడుగా ఎప్పుడు మారతాడు?
12. "మనస్సాక్షిని విచారించుట" అని పౌలు మాట్లాడినప్పుడు అతడు చెప్పుచున్నది ఏమిటి?
13. మన మనస్సాక్షి ఎలా సాక్ష్యమిస్తుంది?
14. ఒక మానవుని శరీరంలో గల వివిధ భాగాల ఏర్పాటును పౌలు ఎలా వర్గీక రించాడు? మాదిరిగల వస్త్రధారణ మీ జవాబుకు ఎలా సంబంధించినదై యుంటుంది?
15. భూమి మీద మానవుని జీవితంలో లైంగిక కోరిక అనేది ఒక కారకంగా ఎలా మారింది?
16. మన శరీరాలను మహిమపరచుకొనుటకు ప్రయత్నించడం అనేది సమయం వృథా చేసుకోవడమెందుకవుతుంది? ఒక స్త్రీ శరీర అందముపై మరియు ఒక క్రీడాకారుని భౌతిక శక్తులపై చాలా ఎక్కువ ప్రాముఖ్యతను లోకం ఎందుకు కనబరుస్తుంది?
17. యేసు రక్తంతో కడుగబడుట అనే దానికి మన నాలుగు సామర్థ్యాలలో ఏ సామర్థ్యం ప్రత్యేకంగా సంబంధించినదైయుంటుంది?
18. క్రైస్తవులమైన మనం మన శరీరాలను ఏ వెలుగులో దృష్టించాలి?